# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 23 సెప్టెంబర్ 2023


## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ఉషాకిరణ్ విద్యార్థిని ప్రతిభ



**వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్సెస్ మ్యూజియం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గజ్జల హర్షిని మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. చిరుధాన్యాలు, పౌష్టికా హారమా లేక ప్రీతికర ఆహారమా అన్న అంశంపై పులివెందులలోని రమణప్ప సత్రం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈనెల 25న విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సమినార్‌లో హర్షిని పాల్గొననుంది. తమ విద్యార్థిని సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాస్థాయిలో జ్ఞానాంబిక విద్యార్థులు ప్రతిభ

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో మదనపల్లెకు చెందిన జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరి చారు. గురు వారం అన్నమయ్య జిల్లా రాజంపేటలోని గవర్నమెంటు డిగ్రీ కళాశాలలో నిర్వహిం చిన సాంస్కృతిక, జానపద పోటీలల్లో ఈ కళాశాల విద్యా ర్థులు ప్రథమ, ద్వితీయ బహు మతులు గెలుపొందారు. బంజారు గ్రూప్‌డ్యాన్‌లో ప్రథమ, కొయగ్రూప్స్‌లో రెండవ, ఫోక్‌గ్రూప్‌సాంగ్‌లో మొదటి బహుమతి, ఫోక్‌షోలో మొదటి బహుమతి, సోలో కోయడ్యాన్స్‌లో రెండవ, సోలోఫోక్ సాంగ్‌కు రెండవ బహుమతి సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ప్రధానంచేశారు. విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రమాదేవి, డాన్స్ మాస్టర్ సురేష్, సౌజన్యలు అభినందించారు.

# ఆడపిల్ల భారం కాదు... ఆణిముత్యం

## బాల్య వివాహం వద్దు... చదువే ముద్దు : కలెక్టర్



కడప సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

"పెళ్లంటే నూరేళ్ళ పంట. పరిణితి చెందిన వయస్సులో జరిగితేనే.. ఆ కాపురం కలతలు, కష్టాలు లేని కుటుంబం అవుతుంది. అభం శుభం తెలియని వయ స్సులో చేసే బాల్యవివాహాలు.. బాలికల బంగారు భవిష్యత్తుకు అవరోధాలుగా మారుతున్నాయి. ఈ అవరోధాలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "బాల్య వివాహ నిషేధ చట్టం - 2006'' పటిష్ట అమలుకు చర్యలు తీసుకుంటోంది. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను చేపడు తోంది.'' ఆడపిల్ల పుట్టిందంటే ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని సంబరపడు తారు.. బుడి బుడి అడుగులతో ఇల్లంతా కలియదిరుగుతుంటే సందడి అంతా ఇంతా కాదు. కానీ, బాలికలకు సరైన వయస్సు రాకముందే పెళ్లిచేసి తమ భారం దించు కునేందుకు కొందరు తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్నారు. చదువుకునే వయ స్సులోనే వివాహ బంధం పేరుతో బంధనం వేస్తున్నారు. ఆలోచిం చకుండా, ఉన్నత చదువులు చదివించకుండా, ఉద్యోగాలు చేయనీయకుండా 18ఏళ్ళు నిండ కుండానే పెళ్లిచేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖతో పాటు వివిధ శాఖల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను చేపడు తోంది.'' ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికైనా వస్తే హెల్ప్ లైన్ నంబర్ల ద్వారా వెంటనే సమాచారాన్ని అందుకునే నెట్ వర్క్‌ను డెవలప్ చేయ డం జరిగింది. సరైన వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేయాలని తల్లిదండ్రులు, బంధువులకు అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహాలతో కలిగే నష్టాలను సైతం వివరిస్తున్నారు. అధికారులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, చేస్తున్న ప్రయ త్నాలతో సత్ఫలి తాలిస్తున్నాయి. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్ప్‌లైన్ నంబర్లతో బాల్య వివాహాల వివరాలు పక్కాగా తెలుస్తుండడంతో ముందుగానేవివాహాలను ఆపేస్తు న్నారు.

**18 సంవత్సరాలు నిండిన తర్వాతే..**

అమ్మాయిలకు 18, అబ్బాయిల వయస్సు 21 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేయాలనే నిబంధనలు ఉన్నా కొంతమంది తల్లిదండ్రులు పట్టించు కోవడం లేదు. రహస్యంగా బాల్య వివాహాలు చేయాలనుకునే వారికి అడ్డుకట్ట వేస్తు న్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తమ పిల్లలకు సరైన వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లి చేస్తామంటూ తల్లిదండ్రులు, బంధువుల నుంచి హామీ పత్రాలు తీసు కుంటున్నారు.

**బాల్య వివాహాలతో జరిగే అనర్థాలు..**

బాల్య వివాహాలు చేయడంతో ఎన్నో రకాల అనర్థాలు జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బాలికలు రక్తహీనతకు గురికావడం, అనారోగ్యకర శిశువులకు జన్మనివ్వడం లాంటివి అనేకం జరుగుతున్నాయని, సరైన అవగాహన లేక కలహాలు చోటు చేసుకుని విడాకులు తీసుకునే ప్రమాదం కూడా ఉందని అధికారులు అంటున్నారు.

మానసిక ఆరోగ్యం : చిన్నారి పెళ్లి కూతుళ్లు తమ సహచరులకు దూరమై ఒంటరివారై పోయే అవకాశం ఉంది. అందరిలా ఎదిగే అవకాశం, స్వేచ్ఛ వారికి వుండదు. బరువూ బాధ్యతలు లేకుండా చిన్నపిల్లలుగా వున్న తమకు ఒక్కసారిగా బాల్య వివాహం పేరుతో పెద్దరికం రావడంతో వారి మానసిక పరిస్థితి గందరగోళంగా మారవచ్చు.

గృహ హింస/వేధింపు : చిన్నారి పెళ్లి కూతుళ్లు గృహ హింసకు, వేధింపులకు గురికావచ్చు. సరైన వయస్సులో పెళ్లి చేసుకునే స్నేహితురాళ్లలో కంటే వీరికే వేధింపులు ఎక్కువగా ఉండవచ్చు. ఆ సందర్భాల్లో వారి వేధింపులను పట్టించుకునే వాళ్లే వుండరు.

**ఒక్క ఫోన్ కాల్ తో సేఫ్..!!**

ఆపదలో ఉన్న బాలల తక్షణ సహాయం కొరకు ఈ క్రింది పొందుపరిచిన హెల్ప్ లైన్ నెంబర్ల ద్వారా సమాచారం అందించవచ్చని.. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కరపత్రాలు, గోడపత్రాలు ద్వారా విస్తృత ప్రచారం, ప్రజల్లో అవగా హన పెంచుతోంది.

**సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం అవ్వండి..!**

అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాల వయసు దాటకుండా వివాహం చేయడం చట్ట ప్రకారం నేరం. అంతే కాకుండా.. అమ్మాయి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వివాహాన్ని ఆపకపోవడం, బాల్య వివాహాన్ని నిర్వహించడం, దోహదం చేయడం, నిర్దేశించడం కూడా శిక్షార్హమే. ముఖ్యంగా బాల్య వివాహాలను ప్రోత్స హించే.. వధూవరుల తల్లిదండ్రులు, సంరక్షకులు, పురోహితులు, ఇరుగు పొరుగు వాళ్లు, బాల్యవివాహాలకు మద్దతు పలికిన వారు, బాల్య వివాహం కుదిర్చిన వ్యక్తులు, పెళ్లి సంబంధాల సంస్థలు, పెళ్లిని కవరేజ్ చేసిన వీడియోగ్రాఫర్లు, ఆ పెళ్లి కార్య క్రమంలో పరోక్షంగా భాగస్వామ్యం ఆయిన్ వంటవాళ్లు/ ఆహార పదార్థాలను సర ఫరా చేసినవాళ్లు, మధ్యవర్తులు కూడా శిక్షార్హులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి. బాల్యవివాహాలు చేస్తున్నారనే సమాచారం తెలిసినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తహశీల్దార్లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేసి.. సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలి.

# వాహనాలకు పత్రాలు ఉండవు

- అధికారులు తనిఖీలు చేయరు
- మామూళ్లతో సరిపెట్టుకుంటున్న అధికారులు
- నకిలీ ఇన్సూరెన్సులు ప్రాణాలతో చెలగాటం



బద్వేల్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

బద్వేల్లో అనేక వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో ప్రమాదాల జరిగినప్పుడు ఆ కుటుంబాలకు రావలసిన భీమా సౌకర్యాలు ఇతర సౌకర్యాలు రాకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నారు. పట్టణంలో వాటర్ ప్లాంట్ ద్వారా సరఫరా చేసే నీటి ట్యాంకర్ల ల వాహనాలకు సంబంధించిన పత్రాలు ఒకటి కూడా లేకపోవడం దురదృష్టకరం. అధికారులు తనిఖీ చేయవలసిపోయి మామూలు తీసుకోవడంతో ఇష్టాను రాజ్యంగా పత్రాలు లేకపోయినా రోడ్డుపైన వాహనాలు నడుపుతున్నారు. వారు వేగం చూస్తుంటే ఏదో ఒక వాహనాన్ని కానీ ప్రజలను కానీ ఢీకొట్టే విధంగా నడుపుతున్న డ్రైవర్లకు సరైన శిక్షణ లేకపోవడం వారికి లైసెన్స్ లేకపోవడం వలన ప్రమాదాల జరిగినప్పుడు జరిగే పరిణామాలు అనేకం. పత్రాలు లేకుండా రోడ్డుపైకి వాహనాలు వస్తే సీజ్ చేయవలసిన అధికారులు ఎక్కడే కానీ తనిఖీలు చేయకపోవడంతో రోడ్డుపైన పత్రాలు లేని వాహనాలు వందల కొద్ది ఉన్నాయి. ముఖ్యంగా ఫిట్నెస్ సర్టిఫికెట్లు కూడా తీసుకోకుండానే వాహనాలు రోడ్డు పైకి వస్తున్నాయి. అలాంటి వాహనాలను సీజ్ చేయవలసిన అధికారులు చూసీచూస్నట్లు వివరించడం వలన ఈ రోజు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు వాటికి సంబంధించిన వందల వాహనాలు రోడ్లపైన వేగంగా వెళుతున్న నియంత్రించే వారి కరువయ్యారు. ఈ మధ్యకాలంలో ఇన్సూరెన్స్ కూడా నకిలీ కావడంతో ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టి పదివేల రూపాయలు ఇన్సూరెన్స్ 1500లకు నకిలీ ఇన్సూరెన్స్ తీసుకొని పబ్బం గడుపుకుంటున్నారు. ఎప్పుడైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు భీమా వస్తుందని బాధితులు అనుకుంటున్నా ఆ సమయంలో నకిలీ ఇన్సూరెన్స్ ఉండడం వల్ల ఎలాంటి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇలాంటి వాహనాలు పట్టణంలో వందల కొద్ది ఉండడమే కాకుండా వాటిపై ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో వాహన యజమానులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఉంటే వాహనాలు నడిపే డ్రైవర్లకు లైసెన్స్ లేకపోవడం దురదృష్టకరం. రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించి అందరూ లైసెన్స్ తీసుకోవాలి లేకపోతే ఇబ్బందులు చెప్పే అధికారులు తర్వాత ఎంతమందికి లైసెన్సులు వచ్చాయి ఎంత మంది రోడ్డుమీద లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్నారు అనేదానిపై ఎలాంటి నిఘా తనిఖీలు లేకపోవడం వల్ల వారి ఇష్టానుసారం అయిపోయింది. దీనిని బట్టి చూస్తుంటే అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదు వాహనదారులు నిబంధనలు పాటించడం. పట్టణంలో ఈ వాటర్ ప్లాంట్ల వాహనాల వేగానికి పోలీసులు కూడా అడ్డువేలేని పరిస్థితి ఏర్పడుతుంది.

# వైసిపి అక్రమాలకు భయపడడం

## న్యాయం గెలుస్తుంది : మాజీ ఎమ్మెల్యే రవేష్ కుమార్ రెడ్డి

**రాయచోటి, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త:**



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు తెలుగుదేశం పార్టీ భయపడదని కోర్టులో న్యాయం గెలుస్తుందని రాయచోటి నియోజకర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని బోస్ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పోస్టుకార్డుల ద్వారా చంద్రబాబు నాయుడుకు మేము అండగా ఉంటామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు కోసం అహరి ్నశలు కృషి చేస్తామని చంద్ర బాబుకు భరోసా ఇస్తూ పోస్టు కార్డుల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల నుద్దేశించి రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు న్యాయస్థానంలో న్యాయం గెలుస్తుం దని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపడతాడని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిమ్మి క్కులు ఇక సాగవు అని అన్నారు. రాష్ట్ర ప్రజలు స్వచ్ఛం దంగా పార్టీల కతీతంగా ఆ ఈక్రమ కేసులను ఖండిస్తున్నారని దేశంలోనే కాక విదేశలలో కూడా చంద్రబాబు పేరు ప్రతిష్టలు మూరు మ్రోగుతున్నాయని తెలిపారు. రిలే నిరాహార దీక్షలో రాష్ట్రకార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వల్లీ, చిన్నరెడ్డెయ్య, యాదవ్, పార్థసారది రెడ్డి,లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఉమాపతి రెడ్డి, రామాపురం క్లస్టర్ ఇంచార్జి, రామక్రిష్ట గౌడ్, అక్షు మయ్య, చంద్రమౌళి, మల్లువిష్ణువర్ధన్ రెడ్డి సుబ్బరామరాజుయాదవ్, నాగేశ్వర్ రావు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంతూరులోనే పోలింగ్ కేంద్రం వద్దన్న ఎమ్మెల్యే మేడా

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల ఆగ్రహం



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం వద్దన్నాడు... మెడికల్ కాలేజి అవసరం లేదన్నారు... ఇప్పుడు తన పుట్టిన ఊరిలోనే పోలింగ్ కేంద్రం వద్దని చెబుతున్న ప్రజా నాయకులు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక నిరాహార దీక్ష శిబిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందలూరు మండ లంలోని 85, 86 పోలింగ్ కేంద్రాలు ఎర్రచెరువుపల్లె గ్రామంలో ఉన్నాయన్నా రు. ఆ గ్రామంలో 350 ఓట్లు మాత్రమే ఉన్నాయన్నారు. అయితే ఎమ్మెల్యే సొంతూరు చెన్నయ్యగారిపల్లెలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు అయితే 1.5 కిలోమీటర్లు దూరంలో ఉన్న పూసల కాలని, కిలోమీటరు దూరంలో ఉన్న ఎర్రచెరువుపల్లె, కిలోమీటరు దూరంలో ఉన్న ఈడిగపల్లె, 700 మీటర్ల దూరంలో ఉన్న బాలక్రిష్టాపురం గ్రామాల ప్రజలకు ఎంతో అనువుగా ఉంటుం దన్నారు. ఈ మేరకు తాము ఎన్నికల కమిషన్‌కు చెన్నయ్యగారిపల్లెలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేస్తే ఎమ్మెల్యే గ్రామస్థులు ఒప్పుకోవడం లేదని చెప్పినట్లు రాతపూర్వకమైన లేఖ ఇచ్చారని చెప్పారని పేర్కొన్నారు. చింతలకుంట గ్రామంలో నేటికి 4 కిలోమీటర్లు దూరం నడిస్తే కాని ఓటు వేయ లేని పరిస్థితి అని పేర్కొన్నారు. రామ్‌నగర్‌లో మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేస్తారని, అసెంబ్లి ఎన్నికలు వచ్చేలోగా బాలికల హైస్కూల్లో ఓటర్లు రావాలని చెబుతారని ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. వెంకటరాజం పేటలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలంటే నిబంధనలు అంగీకరించవని తహ శిల్దారు చెప్పా రని పేర్కొన్నారు. జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి చుట్టూ ఉన్న గ్రామాల ఓటర్ల అంతా తమ ఊరికి వచ్చి ఓటు వేయాలని కోరుకుంటున్నారని అందుకే 3పోలింగ్ కేంద్రాలు అక్కడే ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. అధికా రులు కొత్తపోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఆర్అండ్‌బి, పంచాయతి రాజ్‌శాఖ అధికారులతో కొలతలు వేయించుకోవాలని లేదంటే అధికారులు రావాలని, తాము వస్తామని కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించి ఓటర్లకు అసౌకర్యాన్ని తొలగిం చాలని కోరారు. సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎ.ప్రతాప్ రాజు, గన్నే సుబ్బనరసయ్యానాయుడు, సంజీవరావు, కొండా శ్రీనివాసులు, టి.లక్ష్మీనారా యణ, అనసూయమ్మ పాల్గొన్నారు.

# 10వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



బద్వేలు పట్టణంలో బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ, యువ నాయకులు రితీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జరుగుతున్న రిలే దీక్షలు శుక్రవారానికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో కాశినాయన మండ లం టీడీపీ అధ్యక్షులు మురుకూటి విజయ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో కాశినాయన మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై దీక్షలో పాల్గొని తమ నిరసనను తెలిపారు. ఈ దీక్షలో పలువురు నాయకులు జరుపుతున్న పరిణామాల గుర్తు చేస్తూ కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు గురివిరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, కాశినాయన మండలం అధ్యక్షుడు ముక్కోటి విజయకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్య క్షుడు గురివిరెడ్డి, నరసాపురం గ్రామ సర్పంచ్ చిన్న ఖాజావలీ, చెన్నారం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నర్సి రెడ్డి, నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గురువిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాముడు, రామచంద్రయ్య, హుసేన్, శ్రీను, రామ సుబ్బారెడ్డి, తిరుపాలయ్య, నాగిరెడ్డి, శివమ్మ, లక్ష్మీదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**సంబేపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలో గురువారం ప్రవైటు ట్రావెల్స్ బస్సు, లారీ ఢీకొన్న సంఘటనలో గాయపడ్డ షబ్బీర్(67) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం బుడ్డాయపల్లెకు చెందిన షబ్బీర్ గత 20 సంవత్సరాలుగా ట్రావెల్స్ బస్సులో పని చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ప్రొద్దుటూరు నుంచి రామేశ్వరం బయలుదేరిన బస్సు దేవపట్ల వద్ద ప్రమాదానికి గురైన విషం తెలిసిందే. గాయపడ్డ షబ్బీర్ 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరుకు తరలించి చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్ప గించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జగన్ మళ్లీ సీఎం అయితే రైతుల పరిస్థితి అధోగతే

## - మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

**పులివెందుల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**



పులివెందుల ప్రాంత సమస్యలు పట్టించుకోవడంలో సీఎం జగన్ విఫలం అయ్యారని, తాడేపల్లెకు-పులివెందులకు సంబంధాలు కట్ అయ్యాయని, జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్ర రైతాంగంతో పాటు లింగాల మండల రైతుల పరిస్థితి అధోగతి అని స్మార్ట్ మీటర్లతో రైతులపై విద్యుత్ ఛార్జిల బాదుడుకు జగన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. నారా చంద్ర బాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద శుక్రవారం 8వ రోజు లింగాల మండల కన్వీనరు యమ్మనూరు విశ్వనాథరెడ్డి నేతృత్వంలో మండల నాయకులు, కార్యకర్తలు దాదాపు 30మంది రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బీటెక్ రవి సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ సాగునీటితో సాగుచేసే రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. దీంతో ఒక్కొక్క మీటరుకు నెలకు రూ.15వేల నుండి రూ.30 వేల వరకు ఛార్జిలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు వ్యవసాయం చేసే రైతు అనే వారే ఉండరన్నారు. ఆ మీటర్ కూడా రూ.6వేలు అయితే కమీషన్ తీసుకుని రూ.15వేలకు రైతు కొనాల్సి వస్తుందన్నారు. లింగాల మండలంలో పార్టీ బలహీనంగా ఉందని, గతంలో వైకాపా నాయకులు భయభ్రాంతులకు గురి చేసి పార్టీని బలహీన పడిందన్నారు. కమిటిలు వేసి పార్టీని ఎన్నికల సమయానికి బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తెలిపారు. పులివెందుల పట్టణంలో కూడా తెదేపా రోజురోజుకు బలపడుతోందని, కొంతమంది వాకర్స్ దీక్ష శిబిరం వద్ద చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సంతకాలు కూడా చేశారన్నారు. మరికొంతమంది సంతకాలు చేయము.. మీకు ఓటు కావాలా? సంత కం కావాలా అని అడుగుతున్నారంటే మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పక తెదేపా గెలిచి ప్రభుత్వం చేపడుతుందన్నారు. మళ్లీ చంద్రన్న పాలన వస్తుందన్నారు. దీక్షా శిబిరం వద్ద తెదేపా పట్టణ మాజీ అధ్య క్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, మార్కె ట్ కమిటి ఛైర్మన్లు తూగుట్ల మధు సూధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు జోగిరెడ్డి, రఘు, పర్యవే క్షించారు. నిరాహార దీక్షలో లింగాల మండలం నుండి మండల కన్వీనరు, క్లస్టర్ ఇన్ ఛార్జి విశ్వనాథ రెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డం అమర్‌నాథ్, మాజీ మండలా ధ్యక్షుడు పుల్లారెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రాఘవరెడ్డి, తెదేపా రైతు విభాగపు సలహాదారు గురివిరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి, మండల నాయకులు ఓబు ళరెడ్డి, సూరీడు, అభిరామ్, శివకంచిరెడ్డి, చక్రపాణిరెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, అశోక్, సూర్యనారా యణరెడ్డి, రెడ్డి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మునికుమార్, నాగిరెడ్డి, రామగంగి రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సమస్యలుంటే తెలపండి : ఆర్‌డిఓ



**పులివెందుల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గంలోని 301 పోలింగ్ కేంద్రాల పరిధుల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ బూత్‌లలో ఉన్నటు వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పులివెందుల పట్టణంలో ఒకే కాం పౌండ్‌లో ఉన్న పోలింగ్ బూత్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పోలిం గ్ కేంద్రాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. అలాగే ఓటర్ల జాబితాలో కూడా పేరు మార్పులు, గ్రామాల మార్పులు ఉన్నా కూడా తెలపా లన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు గంగాధర్‌రెడ్డి, శివప్రసాద్, హఫీజ్, కిషోర్, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, తిరు పాల్‌రెడ్డి, తెదేపా నాయకులు మధుసూధన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, తహసీల్దారు మాధవ క్రిష్ణారెడ్డి, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు మండలస్థాయిలోనే పరిష్కారం

## కలెక్టర్ విజయరామరాజు

సిద్ధవటం సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం సిద్దవ టం మండల తహసీల్దార్ కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్క రించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలం లో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహిం చేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యక్రమాన్ని ప్రారం భించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం సిద్దవటం మండలం చేరుకోవడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలందరూ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హ తలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివా లయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందా లన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తు లను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలకు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**ఇళ్ల స్థలాలు కేటాయించాలని విన్నవించిన పాత్రికేయులు**

సిద్దవటం మండల కేంద్రంలో తమకు నివేశ స్థలాలు కేటాయిం చాలని.. మండల పాత్రికేయులు కలెక్టర్ వి.విజయ్ రామరాజుకు అర్జీ ద్వారా విన్నవించారు. అందుకు ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి స్పందిస్తూ.. మండల కేం ద్రంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని తెలిపారు. కార్య క్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఏకుల రాజేశ్వర్ రెడ్డి, మాధవరం-1, 2 ఎంపీటీసీలు దేరంగుల శివయ్య, లక్ష్మిరెడ్డి, స్థానిక సర్పంచ్ బావనాసి ఓబులయ్య, సిద్దవటం పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



మహిళలకు 33 శాతం రిజర్వే షన్లు కల్పించడం శుభ పరిణామ మని, నారీ శక్తివందన్ అదిని యమ్ బిల్లు పార్లమెంటులో ఆమో దం పొందడం పట్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, మహిళా నేతలు నారా యణమ్మ, జయశ్రీ, జయలక్ష్మి, సరో జమ్మ, ధనలక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఓబీసీ రిజర్వేషన్లను పొందు పరచకపోవడం బాధాకరమని బీసీ మహిళలు విచారం వ్యక్తపరిచారు. దేశంలో 52శాతం పైబడి జీవిస్తున్న బీసీలలో సగ భాగం ఓబీసీ విభాగ మహిళలు ఉన్నా రన్న విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఓబీసీ మహిళలకు వెంటనే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కడపలో బీసీ సంక్షేమ సంఘం నగర నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నగర కమిటీ అధ్యక్షులుగా జె.నరసింహ, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున యాదవ్, అశోక్‌కుమార్, ముఖ్య కార్యదర్శిగా పల్లా నరసింహారావు, కార్యదర్శిగా ఆంజనేయులును నియమించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు గురుస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రం యాదవ్, ఉద్యోగ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, నేతలు సునీల్ జయంత్, సుంకేసుల ఖాదర్ బాషా, కల్యా సుధాకర్, పస్తం అంజి, ఆర్ల గంగయ్య, మునిరత్నం గౌడ్, శ్రీనివాసులు, నాగరాజు, పట్టుపోగుల సుబ్బా రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై మహా ధర్నా

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన చలో విజయవాడలో గల ధర్నాచౌక్ నందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న తెలిపారు. రాష్ట్రంలో 1400 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో 6,52,671 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా 2020-21 విద్యా సంవత్సరం నుంచి 10 నెలల ఇంటర్‌ను షిప్తో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ఉన్నత విద్యాశాఖ ప్రవేశపెట్టింది దీని వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో 50,677 టటీచర్ పోస్టులు ఖాళీ ఉంటే ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా కేవలం 714 పోస్టులు మాత్రమే ఉన్నాయని అబద్దాలు ప్రచారం చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు మెరుగుపరుస్తామని హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేస్తామని ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తామంటూ పలు హామీలు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో 2019 ఎన్నిక్లో ప్రకటించారు. తీరా అధికారం చేపట్టి 3 సంవత్సరాలు దాటినా విద్యార్థు లకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. పై సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఈనెల 27వ తేదీ చలో విజయవాడ ధర్నా చౌక్ ప్రాంతంలో మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గౌస్, శ్రీనివాసులురెడ్డి, పీడీఎస్‌యూ నగర అధ్యక్షుడు గణేష్, పీడీఎస్‌యూ నగర సహాయ కార్యదర్శి శ్రీనాథ్, నగర నాయకులు బాబు, అశోక్,ప్రసాద్, విశ్వనాథ్, ఖాదర్‌బాషా,అల్లాబకాష్, తౌషిఫ్, జగన్ పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

## - రోడ్డు ప్రమాదంతో కోమాలోకి మల్లికార్జున

తంబళ్లపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



చికిత్స పొందుతున్న మల్లికార్జున

తంబళ్లపల్లె మండల కేంద్రంలో 28ఏళ్ల యువకుడు మల్లికార్జున నాలు గైదు ఏళ్లుగా పోలీసు వాహనానికి తాత్కా లిక డ్రైవరుగా పని చేస్తున్నాడు. వీరిది నిరుపేద కుటుంబం. తల్లి కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. తండ్రి మల్లికార్జునతో పాటు మరొక కుమారుడు ఒకచోట పని చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున తన చదువు మానుకొని తన తమ్ముడిని చదివించి ఉన్నత స్థాయికి చేర్చి తన తండ్రిని రుణ విముక్తిని చేసి తాను వివాహం చేసు కొని సుఖంగా జీవించాలని ఆశించాడు. 3రోజుల క్రితం తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని పరసతోపు వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తూ రోడ్డు ప్రమా దానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై రక్తనాళాలు చిట్లి పోయినట్లు డాక్టర్లు గుర్తించారు. వైద్య సేవలు పొందుతూ కోమాలోకి వెళ్లిపో యాడు. మల్లికార్జున తల ఆపరేషనుకు రూ. లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పేశారు. ఆపరేషన్ చేయాలంటే లక్షలతో కూడిన విషయం కావడంతో అతని స్నేహితులు, బంధువులు దిక్కుతోచని స్థితిలో విలేకరులను ఆశ్రయించి తమను ఆదుకునే దాతల కోసం ఎదురుచూస్తున్నారు. ఆపరేషన్‌ను మనసున్న మా రాజులు ముందుకు వచ్చి ఆదుకుని పుణ్యం కట్టుకోవాలని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మల్లికార్జునను ఆదుకునేందుకు దాతలు ఆయన ఫోన్ పే నంబరు 7993783127, అకౌంట్ నంబరు 35244950137, ఎస్‌బీఐఎన్ 012727కు పంపి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ ఛైర్మన్

బద్వేల్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ను శుక్ర వారం బద్వేల్ మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్క రించి అభినందనలు తెలియజేశారు, కడప జిల్లా ఎస్పీ అంబురాజన్ అనంతపురం కు బదిలీ కావడంతో నూతనంగా వచ్చిన ఎస్పీని మర్యాదపూర్వంగా కాలడం జరిగిందని వారు తెలియజేశారు.

# మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

మైదుకూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మున్సిపల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటి యుసి ఆధ్వర్యంలో స్థానిక మున్సి పాలిటీ కార్యాలయం దగ్గర శుక్రవా రం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ లు పాల్గొన్నారు, అనంతరం ధర్నాను ఉద్దేశించి శివరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పర్మినెంట్,ఔట్ సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల,డ్రైవర్ల,క్లాప్ డ్రైవర్ల, ఆఫీస్ సిబ్బంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే లేకుండా మిన్నకున్నదని, పర్మి నెంట్ కార్మికుల జీపీఫ్ ఖాతాల తెరవింపుపై గానీ, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ 2యేండ్లు దాటినా విడుదలపై ప్రభుత్వంలో చలనమే లేకున్నదని అన్నారు. ఒకవైపు పెండింగ్ సమస్య లు గుట్టల మాదిరి పెరుగుతూనే వున్నా ఉద్యోగ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అనే విషయం ఈ సర్కార్ విస్మరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆలీ, చంద్ర, జర్నియా, దాసరి సతీష్, రవి, రమేష్, హరి, సాయి పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి తిరుమల లడ్డు ప్రసాదం అందించిన ప్రవీణ్



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని మొక్కు కున్న ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి 8 రోజులపాటు కాలినడకన తిరుమల యాత్ర పూర్తి చేసి రాజమండ్రిలోని నారా భువనేశ్వర్‌కి తిరుమల లడ్డు ప్రసాదాలను అందిం చారు. రాజమండ్రిలో ఉన్న నారా భువనేశ్వరుని శుక్రవారం నేరుగా కలిసి తిరు మల ప్రసాదాన్ని అందించారు. తన కష్టాలలో కుటుంబానికి అండగా నిలిచిన చంద్రబాబు ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం వినాయక విగ్రహాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు అనంతరం నిమజ్జనానికి ఎర్రగుంట్ల మండలం కదిరివారి పల్లె గ్రామం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కోలాకాలంగా, మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక నిమజ్జనం ర్యాలీగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నివాస ప్రజలు, పిల్లలు, మహిళలు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థినికి రూ.30వేలు వితరణ..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

పేద విద్యార్థుల చదువు కోసం ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎం.జె.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ పిల్లర్‌లో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థిని గుజ్జుల కళకు రూ.30వేలు డీడీని శుక్రవారం కడపలోకలెక్టర్ విజయరామరాజు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం చేస్తున్న ఆర్థిక సహాయం చాలా గొప్పదని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని సలహా ఇచ్చారు. గతంలో ఎంతో మంది పేద విద్యార్థుల చదువు నిమిత్తం లాప్‌టాప్‌లు, ఫీజులు ఇవ్వడం జరిగిందన్నారు. అసోసియేషన్ పే బ్యాక్ టు ది సొసైటీ అనే డా.బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన పిలుపు నందుకొని ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అమరా వతి, కడప యూనిట్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్, జిల్లా సెక్రటరీ అనిల్‌కుమార్, డీఈఈ వేణుగోపాల్, గరుడయ్య, బ్యాంక్ మేనేజర్ బాల రాజశేఖర్, సీవీ రమణ, రాజారావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మృత్యుంజయకుంట యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



కడప నగరం 11వ డివిజన్ మృత్యుంజయకుంట యూత్ ఆధ్వర్యంలో గురువారం వినాయక ఉత్సవాలు జరి గాయి. లడ్డు వేలం పాటలో రూ.లక్షకు దేరంగుల శివ దక్కించుకున్నారు. ఉత్స వాలు విగ్రహదాత మదూరు పుల్లయ్య ఆధ్వర్యంలో వరుసగా ఐదు సంవత్సరాల వార్షికోత్సవాలు జరిగాయి. 2వ లడ్డు వేలం పాట మనోహర్ రూ.60వేలకు దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని ఊరేగింపుగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దేరంగుల శివ శంకర్, మదూరు భరత్, వరుణ్‌రెడ్డి, బాషా, కిట్టయ్య, వెంకటేష్, అరవింద్, కుళాయప్ప, బ్రహ్మా, రవిశంకర్, సలీం, వెంక టేష్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ గాయకుడు పి.బి. శ్రీనివాస్‌కు నివాళి

వైవీయూ సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధా కర్, కులసచివులు ఆచార్య వై.పి.వెం కట సుబ్బయ్య, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాల కులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అష్టభాషా కోవిదుడు, ప్రసిద్ధ గాయకుడు ప్రతివాది భయంకర శ్రీనివాస్ 94వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది ముందుగా పి.బి.శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరి శోధకులు డా. చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ పి.బి.శ్రీని వాస్ చలన చిత్ర నేపథ్య గాయకుడు మాత్రమే కాదు అష్టభాషా వేత్త, కవి కూడా అని అన్నారు. డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ ఒక కవితలో మొద ట్లోనో, మరో చోటో నిలువుగా ఉన్న అక్షరాలను కలిపి చదివితే విడిగా వేరే వాక్యం వస్తుందని, దాన్ని అంతర్లాపి అంటారని, పి.బి. శ్రీనివాస్ ఆ కవితా పద్ధతిని బహుళ ప్రచారంలోకి తెచ్చారన్నారు. రమేశ్‌రావు మాట్లాడుతూ పి.బి.శ్రీనివాస్ రచించిన అష్టభాషా కవిత ల సంకలనమైన 'ప్రణవం' గ్రంథాన్ని 1997లో ఆకృతి సంస్థ వారు విడుదల చేశార న్నారు. రచయిత కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ పి.బి.శ్రీనివాస్ 1969లో చంద్రుడిపై నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ దిగిన సందర్భంలో 'మేన్ టు మూన్', 'మూన్ టు గాడ్' అనే రెండు పాటలు రాసి అప్పటి అమెరికా అధ్య క్షుడు నిక్సన్ కు, ఆర్మ్ స్ట్రాంగ్‌కు పంపి వారి నుంచి ప్రశంసా పత్రాలు అందుకోవడం విశేష మన్నారు. కార్యక్రమంలో సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసి స్టెం ట్లు ఆర్.వెంకట రమణ, మౌనిక, సిబ్బంది చంద్రకిశోర్, పాఠకులు రంగ, బాలరాజేశ్వరరెడ్డి, ప్రకాశరావు,అశోక్‌రాజ్,రంతు,అనిల్‌కుమార్,జహీద్ పాల్గొన్నారు.

# వైవీయూ పీజీ పరీక్షా కేంద్రాల తనిఖీ

వైవీయూ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



యోగివేమన విశ్వవిద్యాలయ పీజీ సెమిస్టర్ పరీక్షల ను ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్, ప్రధానా చార్యులు ఆచార్య ఎస్ రఘు నాథ్ రెడ్డి తనిఖీ చేశారు. విశ్వవిద్యా లయ ప్రాంగణంలోని మేనేజ్మెంట్ బ్లాక్‌లో విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షలు జరిగే విధానాన్ని గమ నించారు. పరీక్షలు నిర్వాహకులతో మాట్లాడారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహిం చాలని ఆదేశా లిచ్చారు. పరీక్షల నిర్వ హణలో అన్ని శాఖల సహాయ ఆచార్యులు, సహా ఆచార్యులు, ఆచార్యులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వంచనకు పరాకాష్ట జిపిఎస్ అమలు

## ఫ్యాప్టో కడప జిల్లా ఛైర్మన్ మాదన విజయ్‌కుమార్

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) విధానాన్ని అమలు చేసేందుకు మంత్రిమండలి తీర్మానం చేయడం వంచనకు పరాకాష్ట అని ఫ్యాప్టో కడప జిల్లా ఛైర్మన్ మాదన విజయ కుమార్ ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయు లకు జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ చట్టం చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లతో విధులకు హాజరై మధ్యా హ్న భోజన విరామంలో నిరసన తెలియజేశారు. సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నయ వంచనకు పాల్పడుతోందని ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రిస్తా మన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా మాట తప్పి, మడమ తిప్పడ మేనా ! మీ విశ్వసనీయతా అని నిలదీశారు. ఎన్నికలలో హామీ ఇవ్వని అనేక రాష్ట్రాలు ఇప్పుడు పాత పెన్షన్ విధా నాన్ని అమలు చేసే దిశగా సాగుతుంటే, హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిపిఎస్ విధానం దేశా నికే ఆదర్శమని ప్రభుత్వ పెద్దలు చెప్పడం దుర్మార్గమన్నారు. ఉద్యోగుల కాంట్రి బ్యూషన్ తో అమలు చేస్తున్న జిపిఎస్ దేశానికి ఎలా ఆదర్శమవుతున్నదో సమాధా నం చెప్పాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించిన ఈ ప్రభుత్వానికి తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆక్రందనలను అర్థం చేసుకొని జిపిఎస్ విధానాన్ని అమలు చేసే ఆలోచనను ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ సాధనకై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయం లో తమ వైఖరిని మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మ ణ్యం, టి.పెంచలయ్య, ఆర్.వెంకటసుబ్బయ్య, టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరా యుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ్మోహన్ పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్ అంధకారం



కడప సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కడప,కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల యాంటీ ర్యాగింగ్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్, యాంటీ సెక్సువల్ హెరాస్మెంట్, ఉమెన్ ఎంప వర్మెంట్ విభాగం వారి సంయుక్త అధ్వర్యంలో బీ.టెక్ విద్యార్థిని, విద్యార్థులకూ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో బాగంగా ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ జె. ప్రభాకర్ ప్యానల్ లాయర్ కడప వారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడడం వల్ల కలిగే పరిణామాలు, చట్టపరమైన శిక్ష, చర్యలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సోదరభావంతో, స్నేహ భావంతో మెలగాలని హితవు పలికారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని) ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ప్రి.ప్రేమకుమార్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధి పతులు, కన్వీనర్ శ్రీమతి డాక్టర్ ఐ శ్రీవాణి యాంటీ రాగింగ్ కమిటీ సమన్వయ కర్త దుర్గాప్రసాద్, ప్రోగ్రాం కార్య నిర్వాహకులు డాక్టర్ జిరాధా, అధ్యాపక సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



యదువంశ వృక్షం కువైట్ వారి సహ కారంతో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కావేటి వెంకటరమణ, రాధిక కుమారుడు కావేటి హాన్సిత్ పుట్టినరోజు సందర్భంగా వీరబ్ర హ్మేం ద్ర వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధు లకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులలో అన్నదానం చేయడం చాలా మంచిది అన్నారు అనంతరం ముగ్గు ల పోటీలు నిర్వహించారు .

# పోషకాహార మహోత్సవాలు

ఖాజీపేట సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు జరుగు పోషకాహార మహోత్సవాలల్లో భాగంగా ఖాజీపేట మండలం ముత్తులూరుపాడు సెక్టార్ లోని కే బుడ్డాయి పల్లె అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార మహో త్సవ కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవలసిన ఆహారం గురించి రక్తహీనత నివారించడానికి ఏమేమి ఆహారం తీసుకోవాలి పోషకా హార లోపం నివారించడానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలని వివరించారు మనం తీసుకున్న ఆహారంలో మాంసకృతులు సరైన మోతాదులో లేకపోయినా విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా తీసుకున్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతా యన్నారు. అందువల్ల సమతుల ఆహారం మంచిదన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్ నందు టిహెచ్ఆర్ రూపంలో గర్భవతులకు బాలింతలకు బియ్యం, కందిపప్పు, నూనె, గుడ్లు, పాలు వైయస్సార్ కిట్ వంటివి అందజేస్తున్నామని ముత్తులూరుపాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. బాల్య వివాహాల గురించి టీనేజ్ గర్భవతుల గురించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడికి గణనాథుడు

ఖాజీపేట సెప్టెంబర్ 22,ప్రభాతవార్త



ఖాజీపేట మండలంలోని బీసీ కాలనీ లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఐదు రోజులపాటు పూజలు అందుకుని ఐదవ రోజు శుక్రవారం నాడు నిమజ్జనానికి స్వామివారు బయలుదేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో 65 వేల రూపాయలకు కేశవ అనే వ్యక్తి సొంతం చేసుకున్నారు. డబ్బు చప్పుల మధ్య యువత, మహిళలు నృత్యాలు చేస్తూ ఏకదంతుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ఏలాంటి అవాంఛ నీయ సంఘటనలను చోటుచేసుకోకుండా ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహిళా రిజర్వేషన్‌తో బిసిలకు ఉపయోగం లేదు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



దేశ జనాభాలో 50 ఉన్న బీసీలను జనాభా ప్రకారం చట్టసభల లో రిజర్వేషన్ అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని బిజెపి అగ్ర నాయకులు ఆలోచించాలని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు. దేశ జనాభాలో 50శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగం ప్రకారం బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాల్సింది పోయి బీసీలకు ఎటువంటి బీసీ ఉపయోగం లేని మహిళల రిజర్వేషన్ పార్లమెంటులో ప్రకటించడం అనేది అగ్రకులాల వారికి ఉపయోగపడే విధంగా ఉంది అని విమర్శించారు. దేశ జనాభా లో బీసీలు అత్యధికంగా ఉన్నారు వీరు ఆర్థికంగా సామాజికంగా అదేవిధంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారు వీటిని దృష్టిలో పెట్టుకొని చట్టసభ లలో 50శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అతి తొందరలో జాతీయస్థాయిలో ఎలక్షన్స్ వస్తున్నాయని మహిళలకు రిజర్వేషన్ ప్రకటిం చడం ఓటు బ్యాంకు గానే వాడుకోవడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్నదే తప్ప చిత్తశుద్ధితో చేస్తున్నది కాదని విమర్శించారు.కావున దేశ జనాభాలో అత్య ధికంగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రకటించి చిత్తశుద్ధి నిరూపించుకోలేని పక్షంలో బీజేపీ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురి అయ్యి తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి %హ్రశీఎ% వేణుగోపాల్, పార్లమెంట్ దేవాంగ కన్వీనర్ అంపావతన నాగ సుబ్బరాయుడు, బీసీ నాయకుడు మహేష్ కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మేదర బజార్లోని చౌడమ్మ గుడి దగ్గర వినాయక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలిచిన వారికి మొదటి ప్రథమ ద్వితీయ తృతీయ నాల్గవ బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ఇన్నర్ వీల్ క్లబ్ సెక్రెటరీ ఉషారాణి ,ట్రెజరర్ అనురాధ , రాజ్యలక్ష్మి మరియు గరిసపాటిలక్ష్మీదేవి కమిటీ సభ్యులు టీచర్ జయరాం పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుల నిమజ్జనం

చాపాడు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకొని ఐదవ రోజు శుక్ర వారం వినాయక ప్రతిమలు నిమజ్జన కార్యక్రమానికి సీతారామపురం కుం దు నది వంతెన వద్దకు తరలి వెళ్ళాయి. చియ్యపాడు ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. లడ్డు వేలం పాటలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇరగమ్ రెడ్డి కార్తీక్ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. సీతారామపురం నిమజ్జన ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మైనుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# నిజాయితీపరుడు చంద్రబాబును అరెస్టు చేయడం తగదు



ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం సీఎం సురేష్ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, యువ నాయకుడు జయంత్ కుమార్ రెడ్డి దీక్షలకు సంఘీభావంగా దాదాపు 100 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూర్చొని సంఘీభావం తెలిపారు. సురేష్ నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సైకో చేష్టల వలన ఈరోజు నిజాయితీపరులను జైల్లో పెట్టే పరిస్థితి వచ్చిందని ఈ సీఎంను ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి ఓడించం తధ్య మని జోష్యం చెప్పారు. నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం జరుగుతుందని రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను ప్రజలందరూ గమ నిస్తున్నారని సీఎం జగన్మోహన్ రెడ్డిని కచ్చితంగా తగిన గుణపాఠం చెప్పి తీరుతా రని అలాగే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రిలే నిరాహార దీక్షకు మద్దతుగా జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ప్రసన్న, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ముక్తియారు, పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో జోరుగా వినాయక నిమజ్జనం



తంబళ్లపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం పెద్దఎత్తున వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలు ఏర్పాటులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల పాత్ర కీలకంగా మారింది. మధ్యాహ్నం మండలంలో వినాయక విగ్రహాలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక వాయిద్య బృందాలు, డీజేనసౌండ్ సిస్టం, బాణాసంచా, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళల పురుషులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఏడాది వినాయక విగ్రహాల నిమజ్జనం చిన్నేరు ప్రాజెక్టు, పెద్దేరు ప్రాజెకక్టు, పంచాలమర్రి, రా చెరువులలో చేపట్టారు. వినాయక విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు ముందస్తు హెచ్చరికలతో తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## 104 సేవలను తనిఖీ చేసిన డీపీఎంవో




కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామంలో మేడికుర్తి వైద్యాధికారిణి కావ్య గంధ ఆధ్వర్యంలో జరుగుతున్న 104 సేవలను అన్నమయ్య జిల్లా డీపీఎంఒ డా.లోకవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 సేవల గురించి అలాగే వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు వైద్య సేవలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి కావ్యగంధ, ఎంఎల్‌హెచ్‌పీ చందు ప్రియ, ఏఎన్ఎం పార్వతి, ఆశా కార్యకర్తలు ఆదిలక్ష్మీ, గంగాదేవి, చంద్రమ్మ, 104 పైలెట్ సయ్యద్, డేటా ఆపరేటర్ ఆశాలు పాల్గొన్నారు.

## ఆంగ్లేయుల పాలనను తలపిస్తున్న వైకాపా పాలన

### మాజీ ఎమ్మెల్యేలు రమేష్, షాజహాన్‌బాషాలు



మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

బ్రీటీష్‌పాలన కన్నా వైకాపా ప్రభుత్వం కఠినంగా కక్షసాధింపు చర్యగా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషాలు తెలిపారు. అంగళ్ళు అల్లర్ల కేసులో వీరి ఇద్దరికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం మదనపల్లెకు విచ్చేశారు. ఈ సందర్భంగా వీరు వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ కక్షసాధింపు చర్యగానే మచ్చలేని రాజకీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. అవినీతిని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం ఆనవాయితీగా పెట్టుకొందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. వీరికి కర్నాటక సరిహద్దు ప్రాంతాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో చంద్రబాబునాయుడుకు మద్దతుగా చేపడుతున్న రిలేనిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేల తనయులు యశశ్విరాజ్, చాణిక్యతేజ్, జునైద్ అక్బరీ, టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, బాలుస్వామి, ఎస్ఎం.రఫీ, బండి సిద్దప్ప, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, నీలకంఠ, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నాగబాబు పర్యటనను విజయవంతం చేయండి

### జనసేన నాయకులు రామాంజనేయులు



మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఉమ్మడి చిత్తూరుజిల్లా పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి దారం అనితలు కోరారు. శుక్రవారం పట్టణంలోని బర్మావీధి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు శనివారం నుంచి నాగబాబు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పర్యటన చేస్తారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధనాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు నాగబాబు పర్యటనకు విచ్చేసి జయప్రదం చేయాలన్నారు. అదే విధంగా పార్టీ బలోపేతానికి సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దారం అనిత, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆకుల శంకర్, శ్రీనివాసులు, యశ్వంత్, ధరణి, అశోక్ కుమార్, శివరాయల్, శ్రీనివాసులు, గోపాలక్రిష్ణ,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## నేడే కలికిరిలో రక్తదాన శిబిరం

కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



కలికిరి మార్కెట్ యార్డ్ వద్ద ఈనెల 23న శనివారం బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, కలికిరి మండలం బీజేపీ యువ మోర్చ అధ్యక్షుడు గణేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ విశ్వకర్మ భారత ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ సృష్టికర్త దీనదయాల్, మహాత్మ జయంతిలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. దీంతో కలికిరిలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో యువకులు హాజరై రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాబుతో మేము సైతం...

### 9వరోజు కొనసాగిన దీక్షలు



మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు 9వరోజు శుక్రవారం రిలేనిరాహరదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ దీక్షలో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆయన తనయులు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహరదీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా నియోజకవర్గ నలమూలల నుంచి టిడిపి కార్యకర్తలు, నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. బాబుకు మద్దతుగా మేముసైతం అన్న నినాదంతో నిరాహరదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, నిమ్మనపల్లె చింతమాను రెడ్డప్పరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధ, నీలకంఠ, ఆంజినేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు బండి సిద్దప్ప, నాయకులు ఎస్ఎం.రఫీ, లతీఫ్, దాదు, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణకు చట్టభద్దత కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్




మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కెఎన్.రాజుమాదిగ, అధికార ప్రతినిధి వై.రవీంద్రమాదిగలు డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నమయ్యజిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఈ అంశాన్ని ఎందుకు అమలపరచలేకపోతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల మ్యాన్‌పేస్టులో చెప్పిన విధంగా అదికారంలోకి వచ్చి ఏబిసిడి వర్గీకరణ విస్మరించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే రోజుల్లో సంపూర్ణ న్యాయం చేయకపోతే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుమ్ము చిన్నమాదిగ, గండికోట వెంకటేష్ మాదిగ, వై.రాజామాదిగ, ఎస్.రెడ్డిశేఖర్ మాదిగ, కందిమాదిగ, అమృతపొడి నాగేశ్వరయ్యమాదిగ, మోహన్‌మాదిగ, రమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జగణపయ్యా ఇక శెలవయ్యా

### వినాయకుని నిమజ్జనం



రామసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బొజ్జగణపయ్యలకు శెలవయ్య అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. చవితికి ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను ఐదురోజుల పాటు పూజలు నిర్వహించి మేళాతాల నడుమ బాణసంచాపేలుళ్ళు నడుమ ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని గంపనపల్లె గ్రామంలో వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణపతి లడ్డూ వేలం వేయగా శ్రీనివాసులురెడ్డి రూ.13001లకు వేలంపాటల్లో దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ రెడ్డివీరేగౌడు, బసవరాజు, వెంకట్‌రెడ్డి, ఓబులేసు, భాస్కర్‌సూరి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నీరు పెట్టిస్తున్న మూగ ప్రేమ..!

కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



ప్రేమ మానవుల్లోనే కాదు జంతువుల్లో కూడా ఉంటుందని నిరూపిస్తున్న ఈ దృశ్యం మేడికుర్తి పంచాయతీ రోడ్డు మార్గంలో చోటు చేసుకుంది. తోడుగా ఉన్న ఒకరు దూరమైతే ఆ బాధ వర్ణనాతీతం. మండలంలోని మేడికుర్తి పంచాయతీ పారపట్ల రోడ్డు మార్గంలో రెండు జంట పిల్లులు ఉన్నాయి. ఆ పిల్లులు రోడ్డుపై ఉండగా ఒక పిల్లిని వాహనం ఢీకొట్టడంతో చనిపోయింది. దీంతో మరో పిల్లి వాహనాలు వచ్చినప్పుడు పక్కకు వెళ్లడం, తిరిగి చనిపోయిన పిల్లి వద్దకు వెళ్లి చూడడం చూపరులను కన్నీటిపర్యంతం చేసింది.

## ఉండ్రాలయ్యకు వీడ్కోలు

### ఘనంగా వినాయక నిమజ్జం



కేవి.పల్లె, సెప్టెంబరు22 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్టలో శుక్రవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం జడ్పీటీసీ గజ్జల శ్రుతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా వినాయకుని చాందిని బండిలో అలంకరించి ఊరేగించారు.అనంతరం చెక్కభజనలు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా ప్రతి ఇంటిముందు పూజలు చేశారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ గజ్జల శీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టులకు నిరహరదీక్షలు



రామసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపడుతున్న రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ టిడిపినాయకుల దీక్షల్లో పాల్గొన్నారు. వీరికి మద్దతుగా రామసముద్రం మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో సైకోపోవాలి, సైకిల్ రావాలి అన్న నినాదాలు చేశారు.కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చిన్నుస్వామి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, యువత అధ్యక్షులు ప్రశాంత్, మాజీ జడ్పిటిసి శివశంకర్, మాజీ సర్పంచ్ బండెల శివ, టేకుపల్లె రమణ, సలీం, లతీఫ్ ఎల్ శివ, బాలాజి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు విడుదల కావాలని విజయగౌడు, టిడిపి నాయకులు పలు ఆలయాల్లో ముస్లింలు ప్రార్థన మందిరాలలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు చేశారు.

## విశేష పూజలందుకొంటున్న వినాయకుడు





మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

పట్టణంలోని త్యాగరాజవీధిలో వెలిసిన వినాయకుడు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక విగ్రహాన్ని చవితికి ఏర్పాటు చేశారు. ఐదురోజులు సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రుల్లో భజనలు, నృత్యాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ఆర్.శిశిర, పర్ణికల ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్‌కె.తులసీ రామక్రిష్ణ, భక్తాదులు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమత మహోత్సం కార్యక్రమం



పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః

మట్టికా నమన్ కార్యక్రమం కలికిరి ఐటీబీపీ మరియు బోదుమల్లువారిపల్లె గ్రామ సచివాలయ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో స్తానిక మండలంలోని బోదుమల్లువారిపల్లెలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గ్రామస్తుల ఇల్ల నుంచి పిడికిలి మట్టిని సేకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక సర్పంచి బీసీ.జయలక్ష్మీదేవి, ఐటీబీపీ ఇన్స్‌పెక్టర్ వైవి.రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజధాని ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంటు ఆవరణంలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందని తెలిపారు. ఆజాదీ కా అమత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈముగింపు ఉత్సవాలు జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు అందజేసిన మట్టిని ఒక కలశంలో పొందుపరిచారు. అనంతరం గ్రామస్తులచే పాంఛ్ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కలికిరి ఐటీబీపీ సిబ్బంది, బోదుమల్లువారిపల్లె గ్రామ సచివాలయ కార్యదర్శి హరిప్రసాద్, మాజీ సైనికులు జ్ఞానశేఖర్‌రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంటు అనుశ్రీ, రాజు, వెల్ఫేర్ అసిస్టెంటు పల్లవి, వెటర్నరీ అసిస్టెంటు వినయ్, వైసీపీ నాయకులు జ్ఞాన శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8 లీటర్ల నాటుసారా స్వాధీనం : వ్యక్తి అరెస్టు

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త ః



స్తానిక ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీ నరసయ్యకు శుక్రవారం అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని దొడ్డివారిపల్లె, కావలిపల్లె గ్రామాలలో దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన భాస్కర్ అను అతని వద్ద 8 లీటర్ల నాటుసారా కలిగి ఉండగా అతనిని అరెస్టు చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీనరసయ్య తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది సుధాకర్, బాలకష్ణ, లోకేష్‌లు పాల్గొన్నారు.

## రిమాండులో ఉన్న తెదేపా కార్యకర్తల్ని పరామర్శించిన నల్లారి తనూజారెడ్డి



పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చేయని నేరానికి అక్రమంగా కేసులు నమోదుచేసి జైలు జీవితం అనుభవిస్తున్న తెదేపా కార్యకర్తలను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి శుక్రవారం పరామర్శించారు. మదనపల్లె సబ్‌జైలులో ఉన్న పీలేరుకు చెందిన పోలిశెట్టి సురేంద్ర,(సాపలసూరి), రెడ్డి ముని సందీప్ వీరిని పోలీసులు అరెస్టుచేసి తంభళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లులో జరిగిన ఘర్షణ కేసులో నిందితులుగా పేర్లు నమోదుచేసి అరెస్టు చేశారన్నారు. వీరు ముగ్గురు మదనపల్లె సబ్‌జైలులో ఉండగా నల్లారి తనూజారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడాల్సిన పనిలేదని త్వరలో బెయిల్ వస్తుందని మీకు మీకుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు సబ్‌జైలు ఆవరణలో ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అనంతరం నల్లారి తనూజారెడ్డి మదనపల్లె సబ్‌జైలు దగ్గరికి చేరుకోవడంతో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌భాషా, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

## వైకాపా నుండి తెదేపాలో 11 కుటుంబాలు



పులివెందుల రూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :

లింగాల మండల కేంద్రంలోని ఎగుమ లింగాలలోని 11 వైకాపా కుటుంబాలకు చెందిన 30మంది శుక్రవారం తెదేపా మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని తెదేపా కార్యాలయం వద్ద ఉన్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవి తెదేపా కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మీకు అన్నివిధాలా ఏ సమస్య వచ్చినా నేను పరిష్కరించడానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎంతో మందికి ఐటీ రంగంలో ఉద్యోగాలు కల్పించిన నేతను అక్రమంగా అరెస్టు చేయడం కలచి వేసిందన్నారు. బాబు వెంట ఉండాలని తెదేపాలోకి చేరామని, మండలంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. దినేష్, సాయి, బ్రహ్మానందరెడ్డి, రవితేజ, ఆదికేశవరెడ్డి, శివరాం, బ్రహ్మచరణ్, విజయవర్ధన్, విశ్వనాథ, రామాంజనేయులు, కుళ్లాయప్ప, హర్షవర్ధన్‌రెడ్డిలు వైకాపా నుండి తెదేపాలో చేరిన వారిలో ఉన్నారు.

## ఉపాధి హామీలో సోప్ పిట్‌లకు మొదటి ప్రాధాన్యత

### - ఏపీడీ నందకుమార్‌రెడ్డి




తంబళ్లపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరిగే ఉపాధి హామీ పనులలో భాగంగా జగనన్న లే అవుట్‌లలో నిర్మించే పక్కా గృహాల వద్ద సోప్ పిట్ (ఇంకుడు గుంతలు) నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉపాధి హామీ ఏపీడీ నందకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుంతకు రూ.6వేలు చెల్లించడం జరుగుతుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో తంబళ్లపల్లె మండలం ఉపాధి హామీలో సిబ్బంది పనితీరుతో జిల్లాలోనే తగిన గుర్తింపు సంపాదించడం ఖాయమన్నారు. ఆయన వెంట ఏపీవో అంజనప్ప, ఇంజినీరు రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ, కంప్యూటర్ ఆపరేటర్లు రామచంద్ర, షాహిదా, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం



రాయచోటి,సప్టంబర్22,ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కలి ్పంచాలని ఎమ్మార్ ్పయస్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న మయ్య జిల్లా కార్యాలయం ముట్టడించి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్ ్పయస్, ఎమ్మెస్పీ జాతీయ అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధి రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకు నిరాహార దీక్ష చేపట్టి అనంతరం కలెక్టర్ ఎదుట పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్దత కల్పించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

## మారుమూల గ్రామం పులపత్తూరులో కూడా గణేష్ లడ్డూ వేలానికి క్రేజ్

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త

గణేష్ ఉత్సవ వేడుకల్లో స్వామికి సమర్పిస్తున్న లడ్డూ వేలం క్రేజ్‌గా మారింది. పల్లె... పట్టణం అన్న తేడా లేకుండా జరుగుతున్న లడ్డూ వేలంపాట మారుమూల గ్రామమైన పులపత్తూరులో గంధం మహేశ్వర్‌రాజు శనివారం ఏకంగా 24100 రూపాయలు పాడి గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. అలాగే దిగువ బసినాయుడుగారిపల్లెలో కూడా లడ్డూ వేలం ఇదే ధర పలికింది. ప్రతిచోటా లడ్డూ వేలం పాటకు భక్తులు పోటీ పడుతున్నారు. ఫలితంగా ఆయా ఉత్సవ కమిటీలకు ఆదాయం సమకూరుతోంది. విఘ్నాలను తొలగించే వినాయకుని లడ్డూ ప్రసాదం తమకు దక్కితే అంతకంటే తమకేమి కావాలని వేలం పాటలో ప్రసాదాలను దక్కించుకుంటున్న భక్తులు వాపోతున్నారు.

## రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

కొండాపురం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :



పులివెందులలో ఈనెల 24న జరగనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటెద్దు రామలింగా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొండాపురంలో ఆయన మాట్లాడుతూ రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని పులివెందులలో ఇస్లాంపురం సమీపంలో ఉన్న ఎస్ఎస్‌బి గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రెడ్డిజాతి శ్రేయస్సును ప్రోత్సహించడం, జాతిహక్కులు, ప్రయోజనాలు కాపాడుకోవడం, తదితర అంశాలపై చరి ్చంచడం జరుగుతుందన్నారు. రెడ్డి జాతి పిల్లల అభ్యున్నతికి, ఆర్థిక తోడ్పాటు సాధనకై రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఓపియస్ విధానాన్ని అమలు చేయాలి

రాయచోటి, సప్టంబర్ 22, ప్రభాత వార్త:

రాష్ట్రప్రభుత్వం సిపియస్ విధానాన్ని మార్పు తేస్తూ గ్యారెంటెడ్ పెన్షన్ స్కీం (జిపియస్) విధానాన్ని ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ తీర్మానాన్ని చేయడం నిర్ణయం తీసుకోవడాన్ని పునరాలోచంచాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయుఎస్) జిల్లా అధ్యక్షులు కె.రమణా రెడ్డి ప్రధాన కార్యదర్శిఎం. నరశింహులు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సిపియస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు జిపియస్ విధానాన్ని తేవడం శోచనీయమని మరోసారి పునరాలోచించి రాష్ట్ర ప్రభుత్వం ఏపియస్ విధానాన్ని అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి హామీ ఇవ్వకుండా దేశంలో ఆరు రా ్రష్టాలు ఇప్పటికే ఏపియస్ విధానాని ్న అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో దాదాపు 13లక్షల మంది ప్రభుత్వ ఉద్యో గ ఉపాధ్యాయ కార్మికులు ఉన్నారని వారందరికీ ఓపియస్ విధానాన్ని అమలు పరిచి న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘం తెలిపింది. లేని పక్షంలో పోరాటాలు చేయడానికి సిద్దంగా ఉందని తెలియజేశారు.

## స్వామి వారి లడ్డు ప్రసాదం రూ.3.60లక్షలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని తెలుగు గంగ కాలనీలోని వినాయక స్వామి విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి వద్ద ఐదు రోజుల పాటు ఉంచి న ప్రసాదాన్ని శుక్రవారం వేలం పాటను బోవిల్ల సుబ్బారెడ్డి, అంకిరెడ్డిల ఆద్వ ర్యంలో నిర్వహించారు. భక్తులు పోటీ పడి వేలం పాటను పాడారు. ఇందులో భాగంగా స్వామి లడ్డూ ప్రసాదం అధికంగా రూ.3.60లక్షలకు అల్లంపాటి శ్రీని వాసరెడ్డి సొంతం చేసుకున్నారు. కలశం చెంబును కల్యాణమ్మ రూ.89వేలకు, స్వామి వారి మెడలోని లక్ష్మీ దండను తిప్పు వెంకటరెడ్డి రూ.60వేలకు, వెండి విగ్రహాన్ని పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి రూ.50వేలకు, కుంకుమ భరణిని దేవిరెడ్డి లక్ష్మీరెడ్డి రూ.35వేలకు, వెండి పుష్పాలు పాలకొండు జె.సుబ్బారెడ్డి రూ.25వేలకు దక్కించుకున్నారు. అలాగే పంచామృతం గిన్నెలు బోవిళ్లపెంచలరెడ్డి రూ.23వేల కు, స్వామి వారి వద్ద ఉంచిన పండ్లను రూ.10వేలకు మునగపాటి శ్రీలత, చెరకు గడలను ఉత్పత్తి సుబ్బిరెడ్డిలు రూ.8వేలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. ఐదు రోజుల పాటు స్వామి వారి వద్ద ఉంచిన పలు ప్రసాదాలను భక్తులు దక్కించుకున్నారు. పాటదారులకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి ప్రత్యేక బ్యాండ్ మేళతాళాలతో వారి స్వగృహం వరకు తీసుకెళ్లారు.

## జిల్లా స్థాయిలో మెరిసిన అంధ విద్యార్థి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



అంగవైకల్యం ప్రతిభకు అడ్డు కాదని నిరూపించాడు ఓ అంధ విద్యార్థి. ఏపీ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్టీ) వారు జిల్లా స్థాయిలో పులివెందుల జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన సైన్స్ సెమినార్ నందు కన్సోలేషన్ బహుమతిని సాధించాడు. కడప స్థానిక ప్రభుత్వ అంధుల పాఠశాల 8వ తరగతి చదువుతున్న శరవానందరెడ్డిని, గైడ్ టీచర్ వేపరాల ఎబెనెజర్‌ను జడ్జీ ప్రొఫెసర్ ఏడుకొండలు, ఎంఈవో, హెచ్ఎం గంగిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్‌రెడ్డిలు అభినందించారు.

## వెయింగ్ మిషన్లకు స్టాంపింగ్



చిన్నమండెం, సెప్టెంబర్ 22ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల చౌకదుకాణాలకు సంబంధించిన వేయింగ్ మిషన్లకు మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తూనికలు, కొలతల అధికారి నాగరాజ ఆధ్వర్యంలో స్థాపింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థాపింగ్‌కు రూ. 300 ఫీజు వసూలు చేయడం జరిగింది. రిపేర్లు ఉన్నచో 900 రూపాయలు వసూలు చేశారు. స్థాపింగ్‌కు రాని వారి దుకాణాలను వచ్చేనెలలో తనిఖీ చేస్తామన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

సంబేపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల ని సంబేపల్లె ప్రాథమిక ఆరో గ్య కేంద్రం సీహెచ్ఓ సీహెచ్ రాణి తెలిపారు. శుక్రవారం దుద్యాల గ్రామం పెద్ద జంగం పల్లిలో మెడికల్ క్యాంప్ ఏర్పా టు చేశారు. ఆరోగ్య జాగ్రత్తల పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. జ్వరాలు సోకిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం పొందాలన్నారు. ప్రజలకు ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సదాశివరెడ్డి, కృష్ణవేణి, సీహెచ్ఎన్ పూర్ణమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవి శంకర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంకర్ బోల్తా - ఒకరికి గాయాలు

దువ్వూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై ఎడమడక సమీపంలో కేసీ కాలువ దాటిన తరువాత ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడడంతో డ్రైవరుకు గాయాలయ్యాయి. ఈ సంఘటనలో పక్కనే ఉన్న గేదెలపైకి ట్యాంకర్ దూసుకెళ్లడంతో ఒక గేదె మృతి చెందగా మరో గేదెకు గాయాలయ్యాయి. ఆర్లగడ్డ నుంచి మైదుకూరు వెళ్లే ఆయిల్ ట్యాంకర్ డ్రైవరు నిద్రమత్తులోకి వెళ్లాడో లేక గేదెలు ఎదురుగా రావడం తెలియదు కానీ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవరుకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చాగలమర్రి ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని ఓ గేదెల రైతుకు చెందిన గేదె మృతి చెందింది. గేదె విలువ రూ.60వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఏఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలదిన్నె వద్ద గల కుందూ నది వంతెనపై అలాగే రాజుపాలెం మండలం వెల్లాల వంతెన వద్ద తది తర ప్రదేశాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఇందులో భాగం గా ఏఎస్పీ ప్రేరణకుమార్ తమ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాటు నిర్వహించారు. రూరల్ సీఐ రమణారెడ్డి, విద్యుత్తు శాఖ, అగ్నిమాపక శాఖాధికారులు సమన్వ యంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు చిరంజీవి, శివప్రసాద్, అమర్‌నాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

## 17వ రెవెన్యూ మహాసభలకు తరలిరండి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త



అక్టోబరు 1న విజయవాడలో జరిగే 17వ రెవెన్యూ మహాసభలను విజయవంతం చేసేందుకు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తరలిరావాలని జిల్లా రెవెన్యూ అధికారుల అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ చాంబర్‌లో 17వ మహాసభల వాల్‌పోస్టర్లను ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి, తహశిల్దార్లు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, నరసింహ కుమార్‌లతో కలిపి ఆవిష్కరించారు. ప్రతిఒక్కరు రెవెన్యూ ఉద్యోగి మహాసభలకు హాజరయ్యేలా సహకరించాలని ఆర్‌డిఒకు తహశిల్దారులు విజ్ఞప్తి చేశారు.

## సదరం క్యాంపునకు విశేష స్పందన

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:



సభ్య సమాజంలో చాలా మంది వికలాంగులను మనం చూస్తుంటాం వారిని చూస్తే జాలి, దయ కలుగుతుంది. వారిలో సామాజిక ఆర్థిక, సాంస్కృతిక, మానసిక అడ్డంకులను అధికమించడానికి వారికి వనరులపై పూర్తి సామర్థ్యం కల్పించడానికి వారి జీవన స్థితిగతులను కొంత మేరకు మార్చడానికి ప్రభుత్వం కషిచేస్తుంది. అందులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన సదరం క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈక్యాంపులో ఆర్థోఫెడిక్ రోగులకు సంబంధించి వ్యాధిగ్రస్తులకు సదరన్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో 70 మంది రోగులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్థోఫెడిక్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంటు పీవి.గిరిబాబు, ఆరోగ్య సూపర్ వైజర్ శ్రీనివాసులురెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేసిన మహిళా కౌన్సిలర్లు



పులివెందుల రూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :

పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు మద్దతు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డికి, ఇతర పార్లమెంట్ సభ్యులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున పులివెందుల మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టక ముందే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. మహిళా అభ్యుదయంపై అసలైన చిత్తశుద్ధి ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. మహిళలు బాగుంటేనే రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని అని నమ్మిన నాయకుడు ఆయన అని కొనియాడారు. ఇటువంటి నాయకుడికి వచ్చే ఎన్నికలలో మహిళలంతా మద్దతు తెలిపి తిరిగి బంపర్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, లక్ష్మీప్రసన్న, షాహిద, శివలక్ష్మి, రాజేశ్వరి, కాంతమ్మ, గుల్జార్, రజియా, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత.. మానవ వికాసానికి తొలిమెట్టు



వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా వేంపల్లె వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించినట్లు కరస్పాండెంట్ డాక్టర్ చెరసాల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి, వాతావరణ కాలుష్యాన్ని నివారిండానికి, ఇంటికి ఒక చెట్టును పెంచడానికి అందరు సహకరించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి వేంపల్లె పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా మొక్కలు నాటుదాం.. ఊరంతా పచ్చదనం నింపుదాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసులు, తెలుగుశాఖ విభా గాధిపతి డాక్టర్ నాగలక్ష్మిదేవి, లైబ్రేరియన్ మాధవరావు, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాదుని దర్శించుకున్న తులసి రామ్

రాయచోటి, సప్టంబర్22, ప్రభాత వార్త:



రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులో ఎంయస్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుని రాయచోటి రూరల్ సిఐ తులసి రామ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు అనంతరం సిఐ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇమామ్‌తుల్లా ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన అన్నదాన కార్యక్రమమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవడం హర్షనీయమన్నారు. కర్యాక్రమంమలో కమిటీ సభ్యులు మహమ్మద్, జంగంరెడ్డి, రామలింగారెడ్డి, సెరేష్ రెడ్డి, లేపాక్షి, శంకర్ రెడ్డి, రెడ్డెయ్య యాదవ్, మనోహర్ రెడ్డి, నరేంద్ర, నాని తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె సీఐగా చాంద్‌బాషా బాధ్యతలు



వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

వేంపల్లె సీఐగా ఎస్.కె.చాంద్‌బాషా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణే పోలీసుల ఏకైక కర్తవ్యం అన్నారు. శాంతి, భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.

వేంపల్లె సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె.చాంద్‌బాషాను రాష్ట్ర హజ్ కమిటి డైరెక్టరు మునీర్‌బాషా కలిశారు. సీఐను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈయనతో పాటు పలువురు మైనార్టి నాయకులు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బికారి, బండల షకూర్, షామీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన



చిన్నమండెం, సెప్టెంబర్ 22ప్రభాతవార్త: చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లి గ్రామం కొత్తపల్లె గ్రామం చిన్నమండెం గ్రామంలో రాష్ట్ర రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ ఎం. సురేందర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి పి. రామకృష్ణ రాజు మండలంలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న రైతుల పొలాలను శుక్రవారం సందర్శించారు. ప్రస్తుత సంవత్సరంలో వర్షాలు తక్కువగా ఉన్న ఉన్నందువల్ల రైతులు బీడు భూములు, అలాగే వదిలేయకుండా డిపిఎం మోడల్‌లో సాగు చేసుకున్నట్టయితే రైతుకు కందులు, అలసందలు, సజ్జ, ఆముదం, అనుములు ఈ రకాల పంటలు వర్షాభావం పరిస్థితులను ఎదుర్కొని పంటలు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే మంచి ఆరోగ్యకరమైన పోషకాలతో కూడినటువంటి ఆహారాన్ని ప్రజలందరికీ అందించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎంటిఎల్ చందురెడ్డి, మండల పాయింట్ పర్సన్ సుబ్రమణ్య మాచారి, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, మోడల్ మేకర్లు, ఐసిఆర్‌పిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

### ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ



వీరబల్లి ,సప్టంబర్22,ప్రభాత వార్త:

మండలంలోని తాటిగుంటపల్లె పంచాయితీ శికారుపాలెంలోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మఖ్య అథిదులుగా ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథరెడ్డి, నియోజకవర్గ నాయకుడు గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) సర్పంచ్ గోపీనాధ్‌రెడ్డి, ఎంపీటీసీ సుబ్బరామరాజు,లు పాల్గొన్నారు. వీరు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ షికారుపాలెం వైసిపి నాయకుల అభ్యర్థన మేరకు తాము హజరయ్యి గణేశునికి ప్రత్యేక పూజలు చేవామన్నారు. ఈ సందర్భంగా ఆయన శికారుపాలెం ప్రజలు తమపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు తాము ఎన్నటికీ మరువలేమన్నారు. అలాగే జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలుపుతున్న గ్రామ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం హజరైన భక్తులకు, ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం వినాయకుడిని తప్పెట్లు, తాళాలతో సాంసృతిక నృత్యాలతో ఊరేగించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు మల్యూర్ నాయక్, శ్రీనివాసులు నాయక్, బంజారా నాయకుడు శంకర్ నాయక్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌నగర్‌లో 5 గంటల పాటు విద్యుత్తు అంతరాయం

### అధికారులను నిలదీసిన వైకాపా నేతలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోనే విద్యుత్తు సరఫరా అధ్వాన్నంగా మారిందని ఇష్టమొచ్చినట్లు సరఫరా చేస్తున్నారని వైకాపా నేతలు మండిపడ్డారు. విద్యుత్తు నగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం 3.10 గంటలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రాత్రి 7 గంటలకు కూడా రాకపోవడంతో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కూండ్ల వెంకటరమణారెడ్డి ఆరా తీశారు. నలందా విద్యా సంస్థలకు సమీపంలో ఓ ఇంటి నిర్మాణానికి విద్యుత్తు సరఫరా ఇబ్బందిగా ఉండడంతో విద్యుత్తు సరఫరా నిలిపివేసినట్లు తెలిసింది. విద్యుత్తు నగర్ ప్రాంతానికి చెందిన లైన్‌మెన్ ఎల్‌సి తీసుకున్నట్లు తేలింది. దీనిపై ఎఇ స్పందించకపోవడంతో ఎడిఇ సురేంద్రనాథ్‌కు కూడా ఫిర్యాదు చేశారు. అయినా కూడా రాత్రి 8 గంటల వరకు కూడా విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి అటు స్థానికులు ఇటు వైకాపా నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో రాత్రి 8.20 గంటలకు విద్యుత్తు సరఫరా వచ్చింది. ఒక ఇంటి కోసం వందలాది మంది వినియోగదారులను చీకటిలో పెట్టడం ఏమిటని రమణారెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యుత్తు అధికారులను కోరారు.

## బద్వేలు నుంచి ప్రతి నెలా పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### - బద్వేలు డిపో మేనేజర్

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



బద్వేలు నుంచి ప్రతి నెలా పౌర్ణమికి అరుణాచలం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని బద్వేలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 29 పౌర్ణమి సందర్భంగా 2 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బద్వేలు నుంచి అరుణాలచం 28వ తేదీ ఉదయం 5.30 గంటలకు ఆల్ట్రా డీలక్స్ స్పెషల్ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుణ్య క్షేత్రాలైన పెంచలకోన, శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, శ్రీకాళహస్తి- ఈశ్వరుని ఆలయం, కాణిపాకం- శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం (తిరువన్నామలై) వెళ్తుంది. టికెట్ ధర రిజర్వేషన్ కలిపి రూ.1530. ఈ బస్సుకు రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. రిజర్వేషన్ నెం.9569. అలాగే బద్వేలు నుంచి అరుణాచలానికి అదే రోజు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వీసు ఉదయం 6 గంటలకు బయలుదేరి కడప మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూసుకొని అరుణాచలానికి చేరుతుందండి. టికెట్ ధర రిజర్వేషన్ కలిపి రూ.1440. ఈ బస్సుకు రిజర్వేషన్ నెం.60009. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### - వార్తకు స్పందన

## చెంచువారిపల్లిలో డ్రైనేజీ కాలువ పనుల పరిశీలన

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



చెంచువారిపల్లిలో డ్రైనేజీ కాలువ లేక ప్రజలు ఇక్కట్లు అనే వార్త కథనం శుక్రవారం పత్రికలో వెలువడడంతో ఎంపీడీవో విజయారావు స్పందించి కార్యదర్శి మాధవిని పంపి అక్కడ డ్రైనేజీ కాలువ ఎలా చేపట్టాలి, ఎక్కడ నీరు నిలుస్తోంది, గ్రామంలోల పరిస్థితిని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. వీలైనంత త్వరలో గ్రామంలో డ్రైనేజీ కాలువ పనులు చేపట్టి ప్రజల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గ్రామస్థులు అంత వరకు సంయమనం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలోని సిద్దవటం, మైదుకూరు, పోరుమామిళ్ల రోడ్లలో గత ఐదు రోజులుగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించి శుక్రవారం 5వ రోజు పలు విగ్రహాల వద్ద ఉంచిన లడ్డు ప్రసాదం, కలశ చెంబు, చెరకు గడలు తదితర వాటిని భక్తులు వేలం పాటలో దక్కించుకున్నారు. అమ్మవారశాల వీధిలోని కోదండరామస్వామి దేవాలయంలో మాజీ ఆర్యవైశ్య సంఘం వర్తక సంఘం అధ్యక్షులు, వైవీయూ కౌన్సిల్ మెంబర్ కొండపల్లి సుబ్బారావు, మరియు వవీరభద్ర స్వామి దేవాలయంలో సుంకు శివ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అలాగే నెల్లూరు రోడ్డులని ఆంజనేయనగర్‌లో స్వామి వారి లడ్డు ప్రసాదాలు దక్కించుకున్న పలువురికి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వారి స్వగృహం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ఉత్సవాలకు సహకరించిన పలువురు దాతలను శాలువలతో సత్కరించారు. అలాగే మిద్దెరవారిపాలెం, కోటవీధి, వినాయకనగర్‌లో పలువురు యువకులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. ఊరేగింపులో భక్తులకు స్వామి వారి ప్రసాదం అందించారు. అనంతరం స్వామి వారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

సంబేపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



మొక్కలు నాటటి పర్యావరణాన్ని కాపాడుకుందామని మానవతా సంస్థ అధ్యక్షుడు చింతంరెడ్డి వెంకటరామిరెడ్డి, మానవతా సంస్థ ఛైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని అడవి కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా కుటుంబ సభ్యులతో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించగలరన్నారు. శెట్టిపల్లె గ్రామ ఆంజనేయస్వామి గుడి వద్ద మానవతా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలతో ప్రోత్సాహకం అందిస్తోందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు చదువు చెప్పే గురువులను పూజించుకోవాలన్నారు. ఉత్తమ విద్యార్థులకు మానవతా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకటేష్, డైరెక్టర్ రామచంద్రరెడ్డి, మానవతా సభ్యుడు పేరయ్య, పెడబల్లి నాగభూషణం, పాలకుంట చినబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల ఖర్చులపై ఆడిట్

వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :



పాఠశాలల ఖర్చులపై ఆడిట్ తప్పనిసరిగా చేయించాలని ఆడిటర్ వి.సిద్దారెడ్డి అన్నారు. పులివెందులలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంఈవో వీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అకౌంట్స్‌పై ఆడిటింగ్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పులివెందుల, లింగాల, వేముల, వేంపల్లె, చక్రాయపేట, తొండూరు, సింహాద్రిపురం మండలాల పాఠశాలలకు సంబంధించి ఖర్చులపై ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2022-23 సర్వశిక్షా అభియాన్‌కు సంబంధించి గ్రాంటు, స్కూల్ కాంప్లెక్స్ గ్రాంటు, అకౌంట్స్‌పై సి.ఎ.వి.సిద్దారెడ్డి అసోసియేట్స్ ద్వారా ఈనెల 19 నుండి 27వ తేదీ వరకు ఆడిట్ తనిఖీలు చేపడుతన్నట్లు తెలిపారు. 23, 25 తేదీలలో బద్వేలు, 26, 27తేదీలలో కడపకు సంబంధించి ఆడిట్ నిర్వహిస్తామన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలి

### మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన

నందలూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త



నందలూరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ నుంచి అన్ని సచివాలయాల్లో జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా నందలూరు, నాగిరెడ్డిపల్లె, పాటూరు పంచాయతీల్లో జరుగుతున్న ఇంటింటి సర్వే, టోకెన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే జరుగుతున్న తీరు పర్యవేక్షించి ఈనెల 30 నుంచి మొదలు కాబోయే మెగా హెల్త్ క్యాంపుల్లో పాల్గొని స్పెషలిస్టు వైద్యసేవలు ఉచితంగా పొందగలరని, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు గల్ల పరీక్ష చేయించుకోవాలని, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డులు లేనివారు ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా పొందగలరని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

### యంపిపి గాలివీటి రాజేంద్రనాథరెడ్డి

వీరబల్లి ,సప్టంబర్22,ప్రభాత వార్త:

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఎంపీపీ గాలివీటి రా జేంద్రనాథ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరబల్లి గ్రామ పంచాయితీలోని గొడ్డిండ్లవా రిపల్లెలో కల్వర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంమలో ఆయన నియోజకవర్గ నాయకుడు గాలివీటి విజయ సాగర్‌రెడ్డి (మదన్‌రెడ్డి)తో కలసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతేగాకుండా ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చినపుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్థారన్నారు. ముఖ్యంగా గొడ్డిండ్ల వారి పల్లె ప్రజలు తమకు వర్షా కాలంలో వాగు ఎక్కువగా ప్రవహించి ఇళ్ళలోనికి నడుమలలోతు నీళ్లు వస్తాయని వర్షాకాలంలో చాలా కష్టంటా ఉంటుదని వాపోయారు. ఈ సమస్యను వీరబల్లి మాజీ ఎంపీపీ గాలివీటి. వాజయభాస్కర రెడ్డితో కలసి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిదున్‌రెడ్డితో చర్చించగా తక్షణమే ఆయన స్పందించి 5లక్షల రూపాయలు కల్వర్టుకు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో బాగంగానే శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమము చేశామన్నారు. అనంతరం అక్కడున్న కాంట్రాక్టర్‌తో పనులు తొందరగా పూర్తిచేసి ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమమంలో వైసిపి నాయకులు ఆరంరెడ్డి, హరినాధరెడ్డి, శివారెడ్డి, పాపయ్య, పెంచలయ్య, నరశింహులు, జగిలి బాబు, శంకర్ పాల్గొన్నారు.

## గోపనపల్లెలో పొలంబడి కార్యక్రమం



గాలివీడు, సెప్టెంబర్ 22(ప్రభాతవార్త): మండలంలోని గోపనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధి కారి మురళీదర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏ పురుగులకు ఏ మందులు వాడాలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే రైతులకు పంట సాగులో సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

గాలివీడు, సెప్టెంబర్ 22(ప్రభాతవార్త):



ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడు గ్రామంలో జరుగుతున్న జగ నన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలోఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబుచేసి, వైద్యశిబిరాలలో పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారన్నారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.